# Valedictory of National Seminar on Herbal Heritage and Modern Clinical System

తేది: 25. 02. 2020

ద్రావిడ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ శాఖ పీఠాధిపతి ఆచార్య యం. మస్తాన్ ఆధ్వర్యంలో **"ద్రావిడ మూలికా వారసత్వం మరియు ఆధునిక వ్యాధి కారక పోకడలు"** అన్న అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశాన్ని వర్శిటీలోని శ్రీకందుకూరి వీరేశలింగం సెమినార్ హాలులో నిర్వహించారు.

ఈ సదస్సులో వర్శిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ **ఆచార్య డి. శ్రీనివాసకుమార్** ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సుకు ఆహ్వానించబడిన ప్రముఖ వక్త బయోకెమిస్ట్రీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బాలాజీ మాట్లాడుతూ... అధిక బరువును మందు మొక్కల ద్వారా ఎలా తగ్గించుకోవచ్చో తెలిపారు. పెరియార్ యూనివర్శిటీ డా. కొమరన్ మాట్లాడుతూ... పుట్ట గొడుగుల ద్వారా ఫాటీ ఆమ్లాల తగ్గింపు మరియు క్యాన్సర్, ఎయిడ్స్ వ్యాధులలో పుట్ట గొడుగుల పాత్రను వివరించారు. హిమాలయా కంపెనీ సైంటిస్ట్ సుమంత్ మందు మొక్కల సేకరణ గురించి వివరించారు. సదస్సు కన్వీనర్ ఆచార్య వరదరాజులునాయుడు మందు మొక్కల వినియోగాన్ని గురించి వివరించారు. డా. వల్లూరి లోకనాథం సమాపనోత్సవం అడ్రస్ చేశారు. అనంతరం సదస్సులో పాల్గొన్న ఆహ్వానితులను డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య డి. శ్రీనివాసకుమార్ సన్మానించారు. అనంతరం సెమినార్ ఆర్గనైజర్ ఆచార్య మస్తాన్ రెండు రోజుల సదస్సు రిపోర్టును సమర్పించారు. ఈ సందర్భంగా వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య జి. లోకనాథరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య టి. అనురాధ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సదస్సులో బయోటెక్నాలజీ అధ్యాపకులు డా. బి. శ్రీనివాస్, డా. శ్రీప్రియ, డా. ఎస్. రాజేశ్వర్‌రెడ్డి, డా. శోభారాణి, వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన ఆచార్యులు, వివిధ పరిశ్రమల నుండి వచ్చిన సైంటిస్టులు, పరిశోధక విద్యార్థులు పాల్గొని పత్ర సమర్పణలు చేశారు.

